WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

TJ99 NEWS
అనుక్షణం జనం కోసం

# తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 118 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | సోమవారం 7 సెప్టెంబర్ 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు
సెల్ : 97009 59506

# వాడీవేడిగా అసెంబ్లీ



- నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు
- రాష్ట్ర రాజకీయాల్లో వేడిని రాజేసే అవకాశం!
- సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభం
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- కీలక అంశాలపై సభలో చర్చ జరిగే అవకాశం

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం పది గంటలకు ఉభయసభలు మొదలవుతాయి. ఇప్పటికే సమావేశాల నిర్వహణకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. పోలీసు యంత్రాంగంతో పాటు ప్రభుత్వ యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగేట్లు చర్యలు తీసుకుంది. ఈసారి సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలు ఉన్నాయి . ప్రజా సమస్యలు, ప్రభుత్వ పథకాల అమలు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఉద్యోగుల సమస్యలు, సాగునీరు, రైతు సమస్యలు వంటి అంశాలను సభలో ప్రస్తావించేందుకు ప్రతిపక్షాలు

## కుప్పకూలిన హాస్టల్ భవనం

- ఐదుగురు మృతి- శిథిలాల కింద పలువురు-
- అమిత్ షా గోవా పర్యటన రద్దు
- ఢిల్లీ ఆర్‌కేపురంలోని సత్యనికేతన్ ప్రాంతంలో కూలిన హాస్టల్ భవనం
- సహాయ చర్యల్లో పాల్గొన్న పోలీసులు, ఫైర్ సిబ్బంది, డీడీఎంఏ, ఎన్‌డీఆర్ఎఫ్





## ఐరాస వరల్డ్ మ్యాప్‌లో జమ్మూకశ్మీర్, లద్ధాఖ్

- భారత్ అధికారిక పటాల ప్రకారమే ఉండాలి
- జమ్మూకశ్మీర్, లద్దాఖ్‌ను భారత అధికారిక పటం ప్రకారమే చూపాలని భారత్ స్పష్టీకరణ
- తప్పుడు లేదా తప్పుదోవ పట్టించే చిత్రణ తమకు ఆమోదయోగ్యం కాదని వెల్లడి

## బీఆర్ఎస్ నాయకత్వం దిశానిర్దేశం కోల్పోయింది



- ధర్నాలు మాని అసెంబ్లీకి రండి.. సమాధానం చెప్పేందుకు మేం సిద్ధం: శ్రీధర్‌బాబు
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతిఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుంటోందని వెల్లడి
- బీఆర్ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని విమర్శ

## పక్కా ప్లాన్‌తో డ్రగ్స్ నివారణ

- డ్రగ్స్ రహిత భారత్‌తోనే 'వికసిత్ భారత్' కల సాకారం
- 2029 నాటికి దేశాన్ని పూర్తిగా డ్రగ్స్ రహితంగా మార్చడమే లక్ష్యం!
- "2047 నాటికి మాదకద్రవ్యాలు లేని యువశక్తి వికసిత్ భారత్‌ను ముందుకు నడిపించాలనేది ప్రధాని మోదీ లక్ష్యం
- 2029 నాటికి డ్రగ్స్ రహిత భారతదేశమే లక్ష్యం : కేంద్ర హోంమంత్రి అమిత్ షా



## వికసిత్ భారత్ లక్ష్య సాధనకు ఐక్యత అవసరం

- హైదరాబాద్‌లో 'అహింసా స్థూపం'..
- ఆవిష్కరించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- హైదరాబాద్ మియాపూర్‌లో 'అహింసా స్థూపం' ఏర్పాటు
- అహింస బలహీనత కాదని, అదొక గొప్ప బలమని కిషన్ రెడ్డి వ్యాఖ్య
- స్థూపం ఏర్పాటులో చొరవ తీసుకున్న జైన మహిళలను కొనియాడిన కేంద్రమంత్రి
- సాంకేతికతతో పాటు సాంస్కృతిక విలువలను కాపాడుకోవాలని యువతకు హితవు



హైదరాబాద్

కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లోని మియాపూర్‌లో 'అహింసా స్థూపం' ఆవిష్కరించారు. శాంతి, అహింస అనే గొప్ప సందేశాన్ని సమాజంలో మరింత బలంగా చాటిచెప్పేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఇది కేవలం ఒక కట్టడం ఆవిష్కరణ కాదని, శాంతి, అహింస వంటి కాలాతీతమైన సిద్ధాంతాలను పరిరక్షించి, భవిష్యత్ తరాలకు అందించే గొప్ప ప్రయత్నమని స్పష్టం చేశారు.



## విద్యార్థుల గొంతు వినండి

- లేదంటే 'ఛత్రోం కీ గూంజ్' తీవ్రమవుతుంది: రాహుల్
- మహారాష్ట్రలో వేలాది మంది విద్యార్థుల నిరసనలపై రాహుల్ గాంధీ స్పందన
- పేపర్ లీకులు, నిలిచిపోయిన నియామకాలపై ప్రభుత్వాన్ని నిలదీత
- ఎంపీఎస్‌సీ విశ్వసనీయతను దెబ్బతీశారంటూ బీజేపీ ప్రభుత్వంపై ఆరోపణ

# ఉభయసభల్లో ఎండగట్టాలి

- కాంగ్రెస్‌ది థర్డ్ క్లాస్ పాలన
- ప్రభుత్వంపై గట్టిగా పోరాడాలి
- కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన డిజాస్టర్, అట్టర్ ఫ్లాప్
- ఎర్రవల్లిలో మాజీ సీఎం కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం
- హాజరైన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు
- బీఆర్ఎస్ కార్యాచరణపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం



హైదరాబాద్

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన డిజాస్టర్, అట్టర్ ఫ్లాప్ అని మాజీ సీఎం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విమర్శించారు. కేసీఆర్ అధ్యక్షతన సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలో ఆ పార్టీ శాసనసభాపక్ష (బీఆర్ఎస్ఎల్పీ) సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై బీఆర్ఎస్ నేతలతో ఆయన చర్చించారు. బీఆర్ఎస్ కార్యాచరణపై ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. కృష్ణా, గోదావరి నదీ జలాల అంశంపై ఉద్ధృతమైన పోరాటం చేయాలని బీఆర్ఎస్ సభ్యులకు కేసీఆర్ సూచించారు. ఉద్దేశపూర్వకంగా రైతులకు సాగునీరు ఇవ్వకుండా ప్రభుత్వం గోస పెడుతోందని, రాజకీయాల కోసం అద్భుతమైన కాళేశ్వరం ప్రాజెక్టును పడావు పెట్టారని విమర్శించారు. ప్రాజెక్టుల పంపులు ఎందుకు ఆన్ చేయడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుల దగ్గరకు వెళ్దామని అన్నారు. అసెంబ్లీ,



## ఈ సమస్యల గురించి మాట్లాడరేం!

- అందనంత దూరంలో మీరు
- అందుకే ప్రచారాలు అవసరం
- మోదీపై ఖర్గే విమర్శలు
- ప్రధాని మోదీ 'యాంగ్రీ అంకుల్' వ్యాఖ్యలపై మల్లికార్జున ఖర్గే స్ట్రాంగ్ కౌంటర్

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక


# స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ కోఆర్డినేషన్ సపోర్ట్ టీం మెంబర్‌గా “ కే ఎం ఆర్”




Coordination Teams for Local Body Elections (Parliament Constituecy Wise)

| S No | Parliament | Name |
|---|---|---|
| Coordinator | | |
| 1 | Srikakulam & Vizianagaram | Smt Lokam Naga Madhavi |
| Coordination Team | | |
| 2 | Srikakulam | Sri Pedada Ram Mohan |
| 3 | Srikakulam | Sri Gedela Chaitanya |
| 4 | Srikakulam | Smt J Vishnu Priyanka |
| 5 | Vizianagaram | Sri Gurana Ayyalu |
| 6 | Vizianagaram | Smt Palavalasa Yasaswini |
| 7 | Vizianagaram | Sri S Viswaksen |
| Support Team | | |
| 8 | | Sri Korukonda Malleswararao |
| 9 | | [illegible] |
| 10 | | Sri Nandupilli Dandasi |

**జనసైనికులతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తాను...**
**స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలక బాధ్యత అప్పగించిన “జనసేన పార్టీ అధినేత “**
**జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యం...” కేఎంఆర్”**
**ప్రజా సంక్షేమమే ధ్యేయం.... “కేఎంఆర్ “**
**తన శక్తి మేరకు నిరంతరం పనిచేస్తాను..**
**కోరుకొండ మల్లేశ్వరరావు**

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం:**

ఆమదాలవలస నియోజకవర్గం లో స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన పార్టీ కోఆర్డినేషన్ సపోర్ట్ టీం మెంబర్‌గా శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలోనీ తనకు బాధ్యతలు అప్పగించిన జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ కి కోరుకొండ మల్లేశ్వరరావు ( కేఎంఆర్) హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కోరుకొండ మల్లేశ్వరరావు మాట్లాడు తూ... తనపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతను అప్పగించిన జనసేన పార్టీ అధినాయకత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు. పార్టీ తనకు అప్పగించిన ఈ బాధ్యతను కేవలం ఒక పదవిగా కాకుండా, జనసేన పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రజలకు మరింత చేరువగా పనిచేసేందుకు లభించిన ఒక పవిత్రమైన అవకాశంగా భావిస్తున్నానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఆమదాలవలస నియోజ కవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులతో సమన్వయం చేసుకుంటూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ అధినాయకత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా నిబద్ధత, క్రమశిక్షణతో పనిచేస్తానని స్పష్టం చేశారు.. అలాగే, తనకు ఈ బాధ్యతను అప్పగించడంలో సహకరించిన పార్టీ నాయకులకు, ప్రజాప్రతినిధులకు, నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు మరియు ప్రతి ఒక్క జనసైనికుడికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ప్రత్యేక ధన్యవాదాలు :**
నాపై ఉంచిన నమ్మకాన్ని ఎల్లప్పుడూ గౌరవిస్తూ, పార్టీ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవ అందించేందుకు నా వంతు కృషి చేస్తాను అని ఆయన అన్నారు.

# మదీనాగూడలో 100 పడకల ‘మదర్ చైల్డ్’ ఆసుపత్రి ప్రారంభం

**ప్రణామ్ హాస్పిటల్స్ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ**
**మహిళలు, చిన్నారుల కోసం అత్యాధునిక వైద్య సదుపాయాలు**
**అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్యం అందించడమే లక్ష్యం**

**తెలుగుజ్యోతి మియాపూర్, సెప్టెంబర్ 6:**



మదీనాగూడలోని ప్రణామ్ హాస్పిటల్స్ నూతన భవనంలో మహిళలు, చిన్నారుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 100 పడకల ‘మదర్ ః చైల్డ్’ ఆసుపత్రిని ఆదివారం ఘనంగా ప్రారంభించారు. పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్, బీజేపీ నాయకులు రవికుమార్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. డాక్టర్ మనీష్ బృందం అన్ని ఆధునిక సదుపాయాలతో ఆసుపత్రిని తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. మూడు అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, 100 పడకల సామర్థ్యం కలిగిన ఈ ఆసుపత్రి ద్వారా మహిళలు, చిన్నారులకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అనుభవజ్ఞులైన వైద్యుల పర్యవేక్షణతో పాటు ఇన్ఫెక్షన్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టడం ప్రశంసనీయమన్నారు. ప్రణామ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మనీష్ గౌర్, ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ ప్రజ్ఞా శ్రీవాస్తవ మాట్లాడుతూ.. ఇప్పటికే 150 పడకల మల్టీ-స్పెషాలిటీ వైద్య సేవలు అందిస్తున్నామని, మహిళలు మరియు చిన్నారులకు మరింత ప్రత్యేకమైన వైద్యం అందించేందుకు ఈ నూతన 100 పడకల భవనాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆసుపత్రిలో అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, ఐసీయూలు, ఎన్ఐసీయూ, పీఐసీయూ, మెటర్నల్ ఐసీయూలతో పాటు ప్రత్యేక సూట్ రూమ్‌లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. సాధారణ ప్రజలకు అందుబాటు ధరల్లో నాణ్యమైన వైద్యం అందిస్తూ, ప్రతి కుటుంబానికి ఆత్మీయంగా భరోసా కల్పించే ‘ఫ్యామిలీ హాస్పిటల్’గా సేవలందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో టైర్-2, టైర్-3 నగరాలకు సైతం తమ వైద్య సేవల నెట్‌వర్క్‌ను విస్తరించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ కృష్ణ ప్రసాద్, మనోజ్, సీఓఓ గీతా భవాని, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నరకయాతనకు తెరపడేనా..?

**లింగంపల్లి ఎక్స్ రోడ్డుపై కూల్చివేతలు..**
**150 అడుగుల రహదారి విస్తరణకు శ్రీకారం**

**అమీన్ పూర్, సెప్టెంబర్ 6: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్**







ఏళ్లుగా ట్రాఫిక్ రద్దీతో నిత్యం నరకయాతన అనుభవిస్తున్న వాహనదారులకు ఊరట కలిగించే దిశగా అడుగులు పడుతున్నాయి. అమీన్ పూర్--లింగంపల్లి రహదారి విస్తరణలో భాగంగా లింగంపల్లి ఎక్స్ రోడ్డు వద్ద కూల్చివేతల ప్రక్రియ ప్రారంభమైంది. 150 అడుగుల రహదారి విస్తరణకు మార్గం సుగమం చేసే చర్యల్లో భాగంగా టౌన్ ప్లానింగ్ అధికారులు రంగంలోకి దిగారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపట్టిన ఈ చర్యలను టౌన్ ప్లానర్ ఏసీపీ ప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు.

**కదులుతున్న రహదారి.. తగ్గనున్న రద్దీ?**
అమీన్ పూర్ నుంచి లింగంపల్లి వైపు వెళ్లే ప్రధాన మార్గంలో పెరుగుతున్న వాహనాల రాకపోకలకు అనుగుణంగా రహదారి వెడల్పు లేకపోవడంతో ప్రతిరోజూ వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు. ముఖ్యంగా లింగంపల్లి ఎక్స్ రోడ్డు వద్ద రద్దీ తీవ్రరూపం దాల్చడంతో ప్రయాణికులు గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో 150 అడుగుల రహదారి విస్తరణ పనులకు అడ్డుగా ఉన్న నిర్మాణాల తొలగింపుతో కీలక మార్గం విస్తరణకు బాటలు పడుతున్నాయి.

**ప్రయాణికులకు ఊరటే లక్ష్యం**
రహదారి విస్తరణ పూర్తయితే అమీన్ పూర్--లింగంపల్లి మార్గంలో వాహనాల రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు, కీలక కూడళ్ల వద్ద ట్రాఫిక్ ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది. నిత్యం ఈ మార్గంలో ప్రయాణించే ఉద్యోగులు, విద్యార్థులు, స్థానిక ప్రజలకు ప్రయాణ సమయం కూడా తగ్గే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటివరకు ట్రాఫిక్‌లో చిక్కుకుని ఇబ్బందులు పడిన వాహనదారులకు.. రహదారి విస్తరణ చర్యలు ఆశాకిరణంగా మారుతున్నాయి. రహదారి విస్తరణలో భాగంగా జరుగుతున్న కూల్చివేతల ప్రక్రియను అధికారులు కొనసాగిస్తున్నారు. అమీన్ పూర్-- లింగంపల్లి మార్గంలో శాశ్వతంగా ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపే దిశగా ఈ చర్యలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి.

## కొత్తూరు తండాలో ఆరు గ్యారంటీలు.. 420 హామీలను వెంటనే అమలు చేయాలి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్



**షాద్ నగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 6 (తెలుగు జ్యోతి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ విమర్శించారు. హామీలను గుర్తు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆదివారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని కొత్తూరు తండా 4వ వార్డులో ‘కాంగ్రెస్ బాకీ కార్డు’ పేరుతో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజలకు గుర్తు చేస్తూ ‘బాకీ కార్డులు’ పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు ఇస్తామన్న రైతు భరోసా, రైతు రుణమాఫీ, కౌలు రైతులకు రూ.15 వేల ఆర్థిక సహాయం, మహిళలకు నెలకు రూ.2,500, రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సాయం, నిరుద్యోగులకు ఏటా రెండు లక్షల ఉద్యోగాలు, తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మాదారం నరసింహులు గౌడ్, జాండగూడెం అనిత శ్రీనివాస్ గౌడ్, సోమ్లా నాయక్, మాధవి గోపాల్ గౌడ్, మాజీ ఎంపీటీసీ అనురాధ కృష్ణ గౌడ్, రవి నాయక్, వీరమోని శీను, విష్ణుమూర్తి, పరంధాములు గౌడ్, బాలు నాయక్, బాబు నాయక్, సురేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## వాస్తు, జ్యోతిష్య రంగంలో విశేష సేవలకు కొల్లు వెంకటేష్ కు వాస్తు రత్న అవార్డుతో ఘన సత్కారం




**తెలుగు జ్యోతి సెప్టెంబర్ 6 హైదరాబాద్:**

వాస్తు, జ్యోతిష్య రంగాల్లో విశేష సేవలు అందిస్తూ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్న లి కొల్లూ వెంకటేష్‌లిను వాస్తు రత్న అవార్డుతో ఘనంగా సత్కరించారు. హైదరాబాద్‌లోని బిర్లా ప్లానిటోరియంలో సుమన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ శాసనసభ స్పీకర్ మధుసూదనాచారి, ప్రముఖులు వేణుగోపాలాచారి చేతుల మీదుగా కొల్లూవెంకటేష్ ప్రతిష్ఠాత్మక అవార్డును అందజేశారు. ఆరా ఎనర్జీస్, రెసిడెన్షియల్ వాస్తు, ఇండస్ట్రియల్ వాస్తు, జ్యోతిష్య అంచనాలు వంటి విభిన్న రంగాల్లో కొల్లూరు వెంకటేష్ తన నైపుణ్యాన్ని చాటుకుంటున్నారు. ముఖ్యంగా ఇళ్లు, వాణిజ్య సముదాయాలు, పరిశ్రమలకు సంబంధించిన వాస్తు అంశాల్లో ప్రత్యేక నిపుణుడిగా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ వాస్తు, జ్యోతిష్య రంగాల్లో విశేష కృషి చేస్తున్న నిపుణులను గుర్తించి ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ అవార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. అవార్డు అందుకోవడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ, తనపై నమ్మకం ఉంచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. బిర్లా ప్లానిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమం ప్రముఖుల సమక్షంలో ఘనంగా సాగింది. కొల్లు వెంకటేష్ కు అవార్డు లభించడం పట్ల ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

## క్రీడల్లో విద్యార్థినులు రాణించాలి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ లావణ్య దేవేందర్ యాదవ్

**షాద్‌నగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 6 (తెలుగు జ్యోతి):**



విద్యార్థినులు క్రీడా పోటీల్లో పాల్గొని ప్రతిభను చాటాలని మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు. ఆదివారం షాద్‌నగర్ ఇన్‌చార్జ్ హాజీ ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా స్థాయి అస్మిత ఖేల్ ఇండియా 2026--27 ఉషు మహిళల క్రీడా పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా లావణ్య దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ అమ్మాయిలు ఏ విషయంలోనూ తక్కువ కాదని, క్రీడల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పరశురామ్ నాయక్ పాల్గొన్నారు.

# మ్యాన్‌హోల్ మృత్యుగుంత.. చెత్త కుప్పల రాజ్యం!







**అమీన్‌పూర్‌లో ఇదేనా పారిశుధ్య నిర్వహణ?**
**ప్రమాదకరంగా మారిన గుంత.. పక్కనే పేరుకుపోయిన చెత్త**
**చెత్త సేకరణకు రూ.150 వసూళ్లపై ఆరోపణలు.. అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం**

అమీన్‌పూర్, సెప్టెంబర్ 6:
తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్

అమీన్‌పూర్ సి ఎం సి పరిధిలో పారిశుధ్యం ఎక్కడ? ప్రజల భద్రత ఎక్కడ? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. నిత్యం వందలాది మంది రాకపోకలు సాగించే రోడ్డుపై మ్యాన్‌హోల్ మూత ధ్వంసమై ప్రమాదకరమైన గుంతగా మారినా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు మ్యాన్‌హోల్ పక్కనే భారీగా చెత్త పేరుకుపోవడంతో ఆ ప్రాంతం మృత్యుగుంతతో పాటు చెత్త కుప్పలకు నిలయంగా మారింది.

**హెచ్చరిక బోర్డు లేదు.. రక్షణ చర్యలు లేవు..**
ప్రమాదకరంగా మారిన మ్యాన్‌హోల్ వద్ద కనీసం హెచ్చరికలు, బారికేడ్లు ఏర్పాటు చేయకపోవడం విమర్శలకు తావిస్తోంది. ముఖ్యంగా రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు, చిన్నారులు, వృద్ధులు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రమాదం జరిగే వరకు అధికారులు వేచి చూస్తున్నారా? అంటూ ప్రశ్నిస్తున్నారు.

**పరిశుభ్రత బోర్డు కళ్లముందే చెత్త కుప్పలు!**
పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించే ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రకటన బోర్డు పక్కనే చెత్త కుప్పలు పేరుకుపోవడం అధికారుల పారిశుధ్య నిర్వహణకు అద్దం పడుతోందని స్థానికులు విమర్శిస్తున్నారు. ఒకవైపు పరిశుభ్రతపై ప్రచారం.. మరోవైపు అదే ప్రదేశంలో చెత్త పేరుకుపోవడం ఏమిటని నిలదీస్తున్నారు.

**రూ.150 వసూళ్లపై గుసగుసలు.. విచారణ ఏదీ?**
చెత్త సేకరణ పేరుతో కొందరి నుంచి నెలకు రూ.150 వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బులు చెల్లించిన ఇళ్ల నుంచే చెత్త సేకరిస్తున్నారని, మిగిలిన ప్రాంతాల్లో చెత్త పేరుకుపోతోందని కొందరు స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారులు సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు తేల్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

**కమిషనర్ స్పందించాలి**
ప్రజల భద్రతకు ముప్పుగా మారిన మ్యాన్‌హోల్‌ను వెంటనే మరమ్మతు చేయడంతో పాటు, పేరుకుపోయిన చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. అలాగే రూ.150 వసూళ్లపై వస్తున్న ఆరోపణలపై విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటారా.. లేక ప్రమాదం జరిగాకే మేల్కొంటారా? అన్నదే ప్రశ్న.

# కృష్ణ బృందావన్‌లో ప్రవీణ్‌రెడ్డి ప్యానెల్ హవా..

**53 ఓట్ల ఆధిక్యంతో విజయం.. అధ్యక్షుడిగా ప్రవీణ్‌రెడ్డి**

అమీన్‌పూర్, సెప్టెంబర్ 6 (తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్):

కృష్ణ బృందావన్ కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో ప్రవీణ్‌రెడ్డి ప్యానెల్ విజయకేతనం ఎగురవేసింది. హోరాహోరీగా సాగిన ఎన్నికల్లో మొత్తం 307 ఓట్లు పోలవగా.. ప్రవీణ్‌రెడ్డి ప్యానెల్‌కు 180 ఓట్లు లభించాయి. దీంతో ప్రత్యర్థి ప్యానెల్‌పై 53 ఓట్ల మెజారిటీతో విజయం సాధించింది. ఫలితాల అనంతరం నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా ప్రవీణ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఉదయ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా శరత్, కోశాధికారిగా త్రినాథ్‌బాబు, జాయింట్ సెక్రటరీగా యోగేందర్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా రేవంత్ ఎన్నికయ్యారు. కాలనీ వాసుల విశ్వాసంతో బాధ్యతలు చేపట్టిన నూతన కార్యవర్గం.. కాలనీ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, స్థానిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపింది. ఎన్నికల అనంతరం





కాలనీ వాసులు నూతన కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## బెయిల్ పై విడుదలైన 25 మంది కుటుంబాలను పరామర్శించిన "చింతాడ రవికుమార్ "





**అరెస్ట్ చేస్తే భయపడతామనుకున్నారా...**
**బెయిల్‌పై బయటకొచ్చాం... మరింత బలంగా నిలబడ్డాం!**
**కేసులు పెట్టొచ్చు... కానీ మా సంకల్పాన్ని ఆపలేరు...!**
**అడ్డంకులు ఎన్ని వచ్చినా --- అడుగు వెనక్కి వేసేది లేదు...!**

తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం :

ఆమదాలవలస నియోజవర్గంలో కూటమి ప్రభుత్వం ఇటీవల అక్రమ కేసులో నియోజకవర్గం సమన్వయకర్త చింతాడ రవికుమార్ తో పాటు రిమాండ్ జైలుకు వచ్చి బెయిల్ పై విడుదలైన 25 మంది ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి నాయకులు కు సంఘీభావంగా వారి ఇంటి వద్దకు వెళ్లి జగనన్న మనకు తోడుగా ఉన్నాడు అని ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చి వారి కుటుంబాలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని జగనన్న మాటగా తెలియజేయడం జరిగింది.

## కాలనీల సమస్యలపై అట్టేపల్లి రామప్రభు పర్యటన....

తెలుగుజ్యోతి, మియాపూర్ సెప్టెంబర్ 6:



టి ఎన్ నగర్, ఎఫ్ సి ఐ, విడియా కాలనీల్లో అట్టేపల్లి రామప్రభు పర్యటించి స్థానిక ప్రజలను కలుసుకుని వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు ప్రధానంగా డ్రైనేజీ సమస్యలు, అధ్వానంగా మారిన రోడ్లు, వీధి దీపాల కొరత తదితర సమస్యలను రామప్రభు దృష్టికి తీసుకువచ్చారు. సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా తగిన స్థాయిలో పరిష్కారం కాలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల సమస్యలను విన్న అట్టేపల్లి రామప్రభు మాట్లాడుతూ ప్రజలకు అండగా నేను ఉన్నాను. రోజువారీ రాకపోకలకు ఇబ్బంది కలగకుండా రోడ్లపై అవసరమైన తాత్కాలిక మరమ్మతులు, లెవలింగ్ వంటి పనులను నా స్వంత ఖర్చులతో వెంటనే చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాను. వీధి దీపాల సమస్యను కూడా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేలా చూస్తాను.డ్రైనేజీ, శాశ్వత రోడ్ల నిర్మాణం వంటి ప్రభుత్వ పరిధిలోని పనులను సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని, త్వరితగతిన పరిష్కారం అయ్యేలా నా వంతు కృషి చేస్తాను. ఏ సమస్య ఉన్నా నా దృష్టికి తీసుకురండి" అని హామీ ఇచ్చారు.కాలనీల అభివృద్ధి, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు. ప్రజలకు ఇబ్బంది కలిగించే సమస్యలపై కేవలం హామీలు ఇవ్వడం కాకుండా, నా పరిధిలో ఉన్న పనులను వెంటనే చేపట్టి, మిగతా సమస్యలను అధికారుల సమన్వయంతో పరిష్కరించడమే తన లక్ష్యమని రామప్రభు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టి ఎన్ నగర్, ఎఫ్ సీ ఐ, విడియా కాలనీ వాసులు జయంశంకర్,చంద్రమౌళి,గంగాధర్,చిన్న,నర్శింహ్లు,బాలరాజు,శ్రీను, మహేందర్, ప్రవీణ్,మహేష్, కళ్యాణ్, సత్యసాయి, హనుమంతు, బబ్లు,చరణ్, కార్తీక్,సాయి,ప్రభాకర్,అశోక్,రంగ,రాజు,సునీల్,నీరజ్,విశాల్,జగదీష్, సచిన్, విష్ణు, లడ్డూ, ఉదయ్ ఎ ఆర్ పి టీమ్ సభ్యులు దయాకర్, సోమేశ్వర్, హరినాథ్, శ్రీనివాస్, రమేష్, రాజు, వినీత్, ప్రశాంత్, అజయ్, పాండు లు పాల్గొన్నారు.

## మెట్పల్లి వైద్యుడికి 'బెస్ట్ డాక్టర్ అవార్డు'




**బిర్లా ప్లానెటోరియంలో ఘనంగా అవార్డు ప్రదాన కార్యక్రమం**

తెలుగు జ్యోతి సెప్టెంబర్ 5
హైదరాబాద్:




హైదరాబాద్‌లోని బిర్లా ప్లానెటోరియంలో సుమన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ స్పీకర్ మధుసూదన్ చారి, వేణుగోపాల చారి తదితర ప్రముఖులు హాజరయ్యారు.ఈ సందర్భంగా మెట్పల్లి ప్రాంతానికి చెందిన ప్రముఖ వైద్యుడు, చిరోప్రాక్టర్ డాక్టర్ తిరుపతి బుసాకు వైద్య రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ లి"బెస్ట్ డాక్టర్ అవార్డు"లిను ప్రదానం చేశారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, ఆరోగ్య పరిరక్షణలో విశేష కృషి చేస్తున్న డాక్టర్ తిరుపతి బుసాను ఈ సందర్భంగా ప్రముఖులు అభినందించారు. అవార్డు అందుకోవడం పట్ల డాక్టర్ తిరుపతి బుసా సంతోషం వ్యక్తం చేస్తూ, భవిష్యత్‌లోనూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమంలో పలువురు వైద్యులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు పాల్గొని అవార్డు గ్రహీత డాక్టర్ తిరుపతి బుసాకు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మోస పూరిత హామీల పై నిరసన కార్యక్రమం..

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి సెప్టెంబర్ 6:




హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీలో ఆదివారం రోజు న కాంగ్రెస్ వి ఆరు గ్యారంటీలు కాదు.. కాంగ్రెస్ వి ఆరు మోసపూరిత హామీలు అనే నిరసన కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు.ఈ సందర్భంగా బాకీ కార్డులు, ప్లే కార్డులు ప్రదర్శిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ, వాటిని ఎప్పటిలోగా అమలు చేస్తారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక భృతి, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి/షాదీ ముబారక్ పథకాలలో తులం బంగారం, విద్యార్థినులకు స్కూటర్లు, గృహజ్యోతి పథకం, అర్హులైన పేదలకు సొంత ఇళ్లు వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిందని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు.అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరకపోవడంతో మహిళలు, విద్యార్థులు, పేద కుటుంబాలు తీవ్ర నిరాశకు గురవుతున్నారని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుంది. ప్రజల తరఫున మా పోరాటం నిరంతరం కొనసాగుతుంది అని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కార్పొరేటర్లు హఫీజ్పేట్ డివిజన్ బి ఆర్ ఎస్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ వాలా హరీష్ రావు, మల్లారెడ్డి, సంగారెడ్డి, శేఖర్ గౌడ్, ఎండి జమీర్ జనార్దన్ గౌడ్ , బాబు మోహన్ మల్లేష్, సాబీర్ మేహారాజ్, రాజ్, రమేష్ నాయకులు,ఉద్యమకారులు,మహిళలు, యువకులు ముఖ్యంగా ఆల్విన్ కాలనీ బి ఆర్ ఎస్ నాయకులు వెంకట్ యాదవ్,కిషన్ రావ్, రవీందర్ రెడ్డి,నాగభూషణం సుదర్శన్, రాజు,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## గోప్లారం సిలువగుట్టపై ( INRI వండర్) జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

తెలుగు జ్యోతి దినపత్రిక
సెప్టెంబర్ 6 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.





సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం చర్ల గోపులారం గ్రామంలో ప్రొఫెసర్ మార్గరేట్ రాజరత్నం మనవడు, షోలో మై చార్లెస్ కుమారునీ జన్మదిన వేడుకలు గోపులారం సిలువగుట్ట పైన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో డి ప్రేమానందం రాష్ట్ర నాయకులు ఉమ్మడి మెదక్ జిల్లా అట్రాసిటీ విజిలెన్స్ కమిషన్ మాజీ డైరెక్టర్, మరియు ప్రొఫెసర్ డాక్టర్ మార్గరెట్ రాజరత్నం, పట్నం రత్నయ్య మాజీ సర్పంచ్, పంచాయతీ మెంబర్ సుజాత విద్యానందం, ఎం. వీరమని కృష్ణయ్య, ఎం స్వామి దాస్, పి ప్రభాకర్, పటాన్చెరువు సంఘస్తులు, గోపులారం సంఘస్తులు, డి స్వరూప, డి భాస్కర్, పి శాంతమ్మ, ఎం భాస్కర్, ప్రొఫెసర్ డాక్టర్ నెహెమ్యా కుటుంబ సభ్యులు, బంధువులు స్నేహితులు, గోపులారం గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొని, సిలువ గుట్టపై కేక్ కట్ చేసి, శాలవాలతో పూలమాలతో సన్మానించి, స్వీట్లు తినిపించుకొని, పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# తెలుగు చిత్ర నిర్మాతల మండలి ఎన్నికలలో ఘన విజయం సాధించిన మన ప్యానెల్

**తెలుగు జ్యోతి సెప్టెంబర్ 6 హైదరాబాద్ :**

తెలుగు చిత్ర నిర్మాతల మండలి 2026 ఎన్నికలలో మన ప్యానల్, ప్రోగ్రెసివ్ ప్యానల్ పోటీ చేయగా మన ప్యానల్ నుండి సి కళ్యాణ్ గారు ఏకగ్రీవంగా ప్రెసిడెంట్ గా ఎన్నుకోబడ్డారు. అలాగే అదే మన ప్యానల్ నుండి చదలవాడ శ్రీనివాసరావు గారు కోశాధికారిగా ఎన్నికయ్యారు. వైస్ ప్రెసిడెంట్ గా మన ప్యానెల్ నుండి మోహన్ వడ్లపట్ల గారు, ప్రోగ్రెస్ ప్యానెల్ నుండి దామోదర ప్రసాద్ గారు ఎన్నికయ్యారు. అలాగే జాయింట్ సెక్రటరీలుగా మన ప్యానల్ నుండి అమ్మిరాజు గారు, తుమ్మలపల్లి రామ సత్యనారాయణ గారు గెలిచారు. ఈసీ సభ్యులుగా ప్రోగ్రెసివ్ ప్యానల్ నుండి ముగ్గురు అనగా మైత్రి రవి గారు, నిరంజన్ రెడ్డి గారు, డిఎస్ రావు గారు గెలవగా మన ప్యానెల్ నుండి 12 మంది పద్మిని గారు, ఎషియన్ సునీల్ గారు, మోహన్ గౌడ్ గారు, శివలెంక కృష్ణప్రసాద్ గారు, దానయ్య గారు, వంశీ నందిపాటి గారు, పల్లి కేశవ రావు గారు, శ్రీనివాసరావు గారు, పుల్లారావు గారు, బాపిరాజు గారు, ఆర్ కె కౌడ్ గారు,నయీం గారు గెలిచారు. ప్రస్తుతం సెక్రటరీ పోస్టు గురించి కేసు కోర్టులో ఉండటంతో వారి ఎన్నికల ఫలితాలను ఒక సీల్డ్ కవర్లో ఎన్నికల అధికారి దుర్గా ప్రసాద్ గారు శీల్ చేసి కోర్టులో అప్పగించనున్నారు. 8వ తేదీన కోర్టులో జడ్జ్ గారి సమక్షంలో సెక్రటరీ ఎన్నికల ఫలితాన్ని వెల్లడించనున్నారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ సి కళ్యాణ్ గారు మాట్లాడుతూ...



"ముందుగా మాకు సహకరించి మమ్మల్ని సపోర్ట్ చేసిన మీడియా వారికి థాంక్స్. మాకు ఓటు వేయడం కోసం వచ్చిన దూరం నుండి వచ్చిన అందరికీ థాంక్స్. 95% మెజారిటీతో మన ప్యానెల్ సభ్యులను గెలిపించినందుకు థాంక్స్. మేము ఇక్కడికి మంచి చేయడం కోసం వచ్చాము. నిర్మాతల కోసం వచ్చాము, నిర్మాతల మంచి కోసం పని చేస్తాము. అన్ని పరిశ్రమలకంటే తెలుగు పరిశ్రమ బావుంది. మాకు అందరూ కోపరేట్ చేయవలసిందిగా కోరుకుంటున్నాము. అతి త్వరలోనే ఒక ప్రెస్ మీట్ పెట్టి మా కార్యాచరణను వెల్లడిస్తాము. చిన్న నిర్మాతలకు అన్ని విధాలుగా సాయంగా నిలబడతాడు. నాకు సహకరించిన బండ్ల గణేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను" అన్నారు. అలాగే గెలిచిన సభ్యులు అందరికీ వచ్చిన ఓట్లు వెల్లడించి వారి విజయానికి అభినందనలు తెలియజేశారు. అలాగే



సెక్రటరీ సంబంధిత కేసు కోర్టులో ఉండటంతో అధికారంగా కోర్టు వెల్లడించనుంది. కోశాధికారి చదలవాడ శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ... "మాకు మంచి మెజారిటీతో గెలిపించిన ఓటర్లకు థాంక్స్. మాకు సపోర్ట్ ఇచ్చిన నందమూరి కుటుంబానికి, సునీల్ నారంగ్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు. మా ప్యానెల్ లో అనుభవజ్ఞులు ఉండటంతో వారి అనుభవాన్ని ఉపయోగించుకుని సినీ పరిశ్రమను మరింత ఉన్నత స్థాయికి చేరేందుకు కృషి చేస్తాము. చిన్న నిర్మాతలకు అండగా నిలబడతాడు" అన్నారు. తుమ్మల ప్రసన్న కుమార్ గారు మాట్లాడుతూ... "మాకు సపోర్ట్ చేస్తూ వచ్చిన మీడియా వారికి థాంక్స్. ఇక్కడ గెలిచిన సభ్యులు అందరికీ అభినందనలు. పరిశ్రమకు మంచి చేసే వారు గెలిచారు. నిర్మాతల మండలి ఎన్నికలలో బలమైన వ్యక్తులు గెలవడం గొప్ప విషయం" అన్నారు.

# 420 హామీలు.. బాకీ మాత్రం ఎందుకు?







**కొడకంచిలో కాంగ్రెస్ ప్రభుత్వానికి బీఆర్ఎస్ 'బాకీ కార్డు'**

**జిన్నారం: సెప్టెంబర్ 6 తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్**

ఎన్నికల ముందు హామీల జోరు.. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలులో జాప్యం అంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు వినూత్న రీతిలో నిరసనకు దిగారు. 'కాంగ్రెస్ 420 హామీలు--బాకీ' అంటూ రూపొందించిన కార్డులను జిన్నారం మున్సిపల్ పరిధిలోని కొడకంచితో పాటు నల్లూర్, ఉట్ల, దాదిగూడెం, మంగంపేట, జంగంపేట గ్రామాల్లో ప్రజలకు పంపిణీ చేశారు.హామీలను గుర్తు చేస్తూ ప్రజల్లోకి వెళ్లిన బీఆర్ఎస్ నాయకులు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటలకు ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఇకనైనా అమలు చేయాలని, మాటలకే పరిమితం కాకుండా కార్యాచరణ చూపించాలని అన్నారు."హామీల అమలుకు ఇంకా ఎంత సమయం ప్రజలకు ఇచ్చిన మాట ఎప్పుడు నిలబెట్టుకుంటారు?" అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే హామీల అమలుపై స్పష్టత ఇవ్వకపోతే 'బాకీ కార్డుల'ను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజల్లో ప్రభుత్వ హామీలపై అవగాహన కల్పిస్తూ నిరసనను మరింత విస్తరిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్దన్, సీనియర్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాయకోటి రాజేష్, కౌన్సిలర్లు ఉన్యాల శ్రీలత నాగరాజు, పూజారి రాజు, బత్తుల మహేష్, ఆది రామకృష్ణ, శంకరప్ప, కొడకంచి మాజీ సర్పంచ్ శివరాజు, శ్రీశైలం యాదవ్, మల్లేశం, నరేందర్, గోవిందరాజు తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మృత్యుకూపంగా మారిన బోనకల్ ఆర్ఓబీ

**బయటపడ్డ ఇనుప రాడ్లు, భయంలో వాహనదారులు!...**

**వెలుతురు లేక విలవిల: జగ్గయ్యపేట--వైరా బ్రిడ్జిపై కానరాని వీధి దీపాలు -- ప్రాణాలు కాపాడాలంటున్న ప్రజలు!...**

**తాత్కాలిక మరమ్మతులు వద్దు.. శాశ్వత పరిష్కారం కావాలి: రావినూతల మాజీ సర్పంచ్ ఎస్.కె. వజీర్ డిమాండ్...**

**జగ్గయ్యపేట--వైరా రైల్వే ఓవర్ బ్రిడ్జిపై పొంచి ఉన్న ప్రమాదాలు: పట్టించుకోని అధికారులు!**

**బోనకల్ ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 06 తెలుగు జ్యోతి ప్రతినిధి;**

బోనకల్ మండల కేంద్రంలోని జగ్గయ్యపేట--వైరా ప్రధాన రహదారిపై ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రస్తుతం ప్రయాణికుల ప్రాణాలకు ముప్పుగా మారింది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే ఈ కీలకమైన బ్రిడ్జిపై రహదారి పూర్తిగా దెబ్బతిని, లోపలి ఇనుప చువ్వలు/రాడ్లు బయటకు రావడంతో వాహనదారులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు ఈ మార్గం యమపాశంగా మారిందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**తాత్కాలిక పూడికలతో సరిపెడుతున్న యంత్రాంగం...**

రోడ్డు ఉపరితలం పూర్తిగా ఊడిపోవడంతో బ్రిడ్జిపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. గతంలో పలుమార్లు అధికారులు మరమ్మతులు చేపట్టినప్పటికీ, నాసిరకం పనుల వల్ల కొద్ది రోజులకే పరిస్థితి మళ్లీ మొదటికి వస్తోంది. కేవలం తాత్కాలిక పూడికలతో కాలం వెళ్లదీస్తుండటంపై స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సమస్యకు శాశ్వత పరిస్కారం చూపడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**చీకట్లో ప్రమాదాల భయం.. కానరాని వీధి దీపాలు...**

ఒకవైపు దెబ్బతిన్న రోడ్డు, మరోవైపు కనీస వెలుతురు లేకపోవడం సమస్యను మరింత తీవ్రతరం చేస్తోంది.





బ్రిడ్జిపై వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి వేళల్లో ఈ ప్రాంతం పూర్తిగా చీకటిమయమవుతోంది. చీకటిలో రోడ్డుపై ఉన్న గుంతలు, బయటకు వచ్చిన ఇనుప రాడ్లు కనిపంచక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. బ్రిడ్జికి ఇరువైపులా సరైన రక్షణ కంచెలు (క్రాష్ బారియర్లు), డివైడర్లు, హెచ్చరిక బోర్డులు కూడా లేకపోవడంతో ప్రమాద తీవ్రత రెట్టింపు అవుతోంది.

**విలేకరి సత్యానందం మృతి చెందినా కలగని చలనం!...**

ఇటీవలే ఈ రహదారిపై జరిగిన భయంకరమైన రోడ్డు ప్రమాదంలో విలేకరి మంద సత్యానందం అకాల మృతి చెందిన ఘటన స్థానికులను ఇప్పటికీ తీవ్రంగా కలచివేస్తోంది. ప్రాణాలు పోతున్నా అధికారులు స్పందించకపోవడం, శాశ్వత నివారణ చర్యలు



చేపట్టకపోవడం పట్ల మండల ప్రజలు ఆగ్రహంతో రగిలిపోతున్నారు.

**ఆర్ఓబి పై తక్షణమే లైట్లు వేసి ప్రాణాలు కాపాడాలి...**

రావినూతల మాజీ సర్పంచ్ ఎస్.కే. వజీర్ డిమాండ్ రైల్వే ఓవర్ బ్రిడ్జిపై తరచూ జరుగుతున్న ప్రమాదాలను నివారించాలంటే అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని రావినూతల మాజీ సర్పంచ్ ఎస్.కే. వజీర్ డిమాండ్ చేశారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "రాత్రి వేళల్లో తగినంత వెలుతురు లేకపోవడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రాణాలు పోయే వరకు చూడకుండా, అధికారులు వెంటనే స్పందించి బ్రిడ్జిపై హైమాస్ట్ లేదా ఎల్ఈడీ వీధి దీపాలను ఏర్పాటు చేయాలి. ప్రమాదాల నివారణకు శాశ్వత ప్రాతిపదికన బిటి రోడ్డు వేసి, రక్షణ చర్యలు చేపట్టాలి" అని విజ్ఞప్తి చేశారు.

## సుచిత్ర ఎక్స్‌రోడ్‌లో ఘనంగా మైత్రి డెంటల్ క్లినిక్ ఘనంగా ప్రారంభం







**తెలుగు జ్యోతి వజా 6 కుత్బుల్లాపూర్:**

సుచిత్ర ఎక్స్‌రోడ్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన మైత్రి డెంటల్ క్లినిక్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ హాజరై క్లినిక్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన దంత వైద్య సేవలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. ఆధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు.
క్లినిక్ నిర్వాహకులు మైత్రి రెడ్డి, డాక్టర్ కార్యక్రమంలో పాల్గొని అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా క్లినిక్‌లో అందుబాటులో ఉన్న దంత వైద్య సేవలు, ఆధునిక చికిత్సా విధానాలను వివరించారు. కార్యక్రమంలో వైద్యులు, స్థానిక ప్రజలు, అభిమానులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొని మైత్రి డెంటల్ క్లినిక్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు, ప్రముఖ జర్నలిస్ట్ చావా అరుణ్ కుమార్‌కు ఘన సన్మానం...



**బడుగు, బలహీన వర్గాల పిల్లలకు సేవ చేయడం అభినందనీయం: కాంగ్రెస్ పార్టీ నాయకులు...**

**నాగులవంచ గ్రామంలో ఆత్మీయ అభినందన సభ...**

**చింతకాని ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 06 తెలుగు జ్యోతి ప్రతినిధి;**

చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ మరియు ఉపాధ్యాయులు చావా అరుణ్ కుమార్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికై, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డును స్వీకరించిన సందర్భంగా చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం నాగులవంచ గ్రామంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అరుణ్ కుమార్‌ను పూలమాలలు, శాలువాలతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి తమ అభినందనలు తెలిపారు.

**ఉత్తమ సేవలకు దక్కిన గుర్తింపు...**

సభను ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ... చావా అరుణ్ కుమార్ జర్నలిస్టుగా సమాజ హితానికి కృషి చేస్తూనే, ఉపాధ్యాయుడిగా మండలంలోని బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తూ ఎనలేని సేవలు చేస్తున్నారని కొనియాడారు. వారి నిరంతర శ్రమ, విద్యాబోధనలో చూపిస్తున్న ప్రతిభను గు గుర్తించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం చింతకాని మండలానికే కాకుండా నాగులవంచ గ్రామానికి ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, జిల్లా నాయకులు కొప్పుల గోవిందరావు, ఎస్.కె. అబ్దుల్, ఏఎంసీ డైరెక్టర్ బండెల నాగార్జున, సీనియర్ నాయకులు ఆలస్యం బసవయ్య, నెల్లూరు కోటేశ్వరరావు, నెల్లూరు శ్రీనివాసరావు, ఆళ్ల అజయ్, మద్దిని నాగేశ్వరరావు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# ముక్కోణపు సాహిత్య సంబరం

బిఘనంగా 'నాలో నేను -- సుధా అంతర్ ప్రయాణం' పుస్తకావిష్కరణ

బిపుస్తకం ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రజా సంక్షేమానికి వినియోగిస్తాం: సుధారాణి

**తెలుగు జ్యోతి హైదరాబాద్ సెప్టెంబర్ 06**





సాహిత్యం, ఆత్మపరిశీలన, సామాజిక సేవలను మేళవిస్తూ రచయిత్రి, చేయూత వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు సుధారాణి రచించిన 'నాలో నేను -- సుధా అంతర్ ప్రయాణం' పుస్తకావిష్కరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. తపస్వి మనోహరం పబ్లికేషన్స్ ప్రచురించిన ఈ పుస్తకాన్ని బంజారాహిల్స్ రోడ్ నంబర్–-12లోని సుఖం హెల్త్ కేర్ సెంటర్‌లో డాక్టర్ సౌమ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌమ్య మాట్లాడుతూ.. నేటి బిజీ జీవితంలో మనుషులు బాహ్యప్రపం చంపైచూపుతున్నశ్రద్ధనుతమఅంతరంగంపై చూపలేకపోతున్నారని అన్నారు. అలాంటి పరిస్థితుల్లో 'నాలో నేను' పుస్తకం ప్రతి ఒక్కరినీ తమ ఆలోచనలు, భావోద్వేగాలు,అనుభూతులనుపరిశీలించుకునేలా చేస్తుందని పేర్కొన్నారు. మానసిక ప్రశాంతతతో పాటు స్వీయ విశ్లేషణకు ఈ పుస్తకం ఎంతోఉపయోగ పడుతుంద నికొనియాడారు. అనుభూతులు.. ఆటుపోట్లు.. ఆలోచనల సమాహారంరచయిత్రి సుధారాణి మాట్లాడుతూ.. తన జీవితంలో ఎదురైన అనుభూతులు, ఆటుపోట్లు, ఒంటరితనం, వివిధ సందర్భాల్లో కలిగిన ఆలోచనల సమాహారమే ఈ 'సుధా అంతర్ ప్రయాణం' అని తెలిపారు. పుస్తకాన్ని చదివే ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిని అందించడంతో పాటు, తమలో తాము ఆలోచించుకునే చక్కని అనుభూతిని కలిగిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తన రచనను ఎంతో అందంగా ముద్రించి పాఠకుల ముందుకు తీసుకొచ్చిన తపస్వి మనోహరం పబ్లికేషన్స్ హైదరాబాద్ ప్రతినిధులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పుస్తక ఆదాయం.. సేవా కార్యక్రమాలకు అంకితంఈ సందేశాత్మక పుస్తకం ద్వారా వచ్చే ప్రతి రూపాయిని ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో పాటు విధి వంచితులైన చిన్నారుల సంక్షేమానికి వినియోగిస్తామని సుధారాణి తెలిపారు. సాహిత్యం ద్వారా సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతోనే పుస్తక ఆదాయాన్ని సేవా కార్యక్రమాలకు కేటాయిస్తున్నామని చెప్పారు. మత్తు పదార్థాల నివారణపై అవగాహనకేంద్ర ప్రభుత్వం చేపడుతున్న 'నషా ముక్త్' కార్యక్రమం స్ఫూర్తితో డ్రగ్స్, గుట్కా, పాన్ పరాగ్ తదితర మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై యువతకు అవగాహనకల్పించేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహించేందుకు కృషి చేస్తామని సుధారాణి తెలిపారు. అలాగే తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు భవిష్యత్తులో మరింత సహాయం అందించే విధంగా సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రయత్నిస్తు న్నామని చెప్పారు. ఈ కార్యక్రమాలకు దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహకరించాలని ఆమె పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు. డాక్టర్ సౌమ్యకు ఘన సన్మానంకార్యక్రమంలో పాల్గొన్న చేయూత వెల్ఫేర్ సొసైటీ కార్యదర్శి ఏ. కొండల్, ఉపాధ్యక్షురాలు మిద్దెల శాంతి, మాధవి తదితరులు పుస్తకాన్ని ఆవిష్కరించిన డాక్టర్ సౌమ్యను ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా చేయూత వెల్ఫేర్ సొసైటీ భవిష్యత్తులో చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని డాక్టర్ సౌమ్య హామీ ఇచ్చారు. సాహిత్యాన్ని సామాజిక బాధ్యతతో ముడిపెట్టి రూపొందించిన 'నాలో నేను -- సుధా అంతర్ ప్రయాణం'పుస్తకా విష్కరణకా ర్యక్రమం సాహిత్యాభి మానులు, సామాజిక సేవా కార్యకర్తలను ఆకట్టుకుంది.

## తిమ్మినేనిపాలెంలో ఘనంగా మంచినీటి ప్లాంట్ ప్రారంభోత్సవం...

**దాతలు చెరుకూరి సోదరులకు గ్రామస్థుల అభినందనలు...**

**చింతకాని ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 06 తెలుగు జ్యోతి ప్రతినిధి;**

తిమ్మినేనిపాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన శుద్ధి చేసిన మంచినీటి (ఆరో) ప్లాంట్‌ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. గ్రామానికి చెందిన దివంగత చెరుకూరి చెన్నయ్య, లక్ష్మమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు చెరుకూరి వీరభద్రం, చెరుకూరి అప్పారావు గార్లు తమ సొంత ఆర్థిక సహాయంతో ఈ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మట్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు రిబ్బన్ కట్ చేసి ప్లాంట్‌ను ప్రారంభించగా, గ్రామ సర్పంచ్ కొమ్ము ప్రభు స్విచ్ ఆన్ చేసి నీటి సరఫరాను ప్రారంభించారు. అనంతరం వాటర్ ప్లాంట్‌లోని మెషిన్లను ఉప సర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబు, మాజీ సర్పంచులు దమ్మాలపాటి శ్రీదేవి, షేక్ అబ్దుల్ నబీ ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చేందుకు, ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు చెరుకూరి సోదరులు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. సొంత నిధులతో ప్రజలకు ఉపయోగపడే మంచినీటి ప్లాంట్‌ను ఏర్పాటు చేసి తమ తల్లిదండ్రులపై ఉన్న గౌరవాన్ని, గ్రామంపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ డైరెక్టర్ ఆళ్ల శ్రీను, వార్డు మెంబర్లు షేక్ మీరాసాహెబ్, మునగాల హనుమంతురావు, కొమ్ము నాగేష్‌లతో పాటు గ్రామ పెద్దలు దమ్మలపాటి జగన్ మోహన్ రావు, కూచిపూడి సురేష్, కూచిపూడి కోటేశ్వరరావు, దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, షేక్ మదర్ సాహెబ్, సామినేని జమలయ్య, బద్రీ ఖాసీం, చింతల సీతయ్య, ఆళ్ళ మోహనరావు, నాదెండ్ల వెంకటేష్ మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఇందిరా పార్క్ ధర్నాలో షాద్‌నగర్ కాంగ్రెస్ శ్రేణుల భారీ ఎత్తున ర్యాలీ

కేసీఆర్ అసెంబ్లీకి రావాలి.. లేక ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ పాల్గొన్న మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్

**షాద్‌నగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 6 (తెలుగు జ్యోతి):**









హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమానికి షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గానికి చెందిన వివిధ మండలాలు, గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్ నేతృత్వంలో వందలాది మంది కాంగ్రెస్ శ్రేణులు ఇందిరా పార్క్‌కు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేగా అసెంబ్లీ సమావేశాలకు హాజరై ప్రజా సమస్యలపై తన అభిప్రాయాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిపక్షానికి అత్యంత కీలకమైన బాధ్యత ఉందని, ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలపై ప్రశ్నించడం, ప్రజల సమస్యలను అసెంబ్లీ వేదికగా ప్రస్తావించడం, ప్రజల తరఫున గళం వినిపించడం ప్రతిపక్ష నాయకుల బాధ్యత అని అన్నారు. ప్రజలు తమ ప్రతినిధిగా ఎన్నుకున్న కేసీఆర్ అసెంబ్లీకి హాజరై ప్రజల సమస్యలను ప్రస్తావించాల్సిన అవసరం ఉందన్నారు. అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటూ ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కే పరిమితం కావడం సరికాదని విమర్శించారు. ప్రజలు ఇచ్చిన పదవికి, అధికారానికి బాధ్యత వహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కేసీఆర్ ప్రజల తరఫున తన బాధ్యతను నిర్వర్తించేందుకు అసెంబ్లీకి రావాలని, ఒకవేళ అసెంబ్లీకి హాజరు కావడం ఇష్టం లేకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పష్టం చేశారు.

**ప్రజల కోసం పనిచేయడమే కాంగ్రెస్ లక్ష్యం**

మాజీ ఎంపీపీ ఎం. శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చిన అధికారాన్ని ప్రజల సంక్షేమం కోసం వినియోగించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులపై ఉంటుందని అన్నారు. ప్రజాధనం విషయంలో ప్రతి ఒక్కరూ జవాబుదారీతనంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అండగా నిలుస్తాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని ఆయన అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. పార్టీ అధిష్ఠానం పిలుపునిచ్చే ప్రతి కార్యక్రమానికి షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరవుతున్నారని అన్నారు.

**ఐక్యంగా ముందుకు సాగుతున్న కాంగ్రెస్ శ్రేణులు**

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నాయకత్వంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు సాగుతున్నాయని నాయకులు తెలిపారు. మండలాలు, గ్రామ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను బలోపేతం చేస్తూ ప్రజలకు మరింత చేరువయ్యేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన ధర్నాకు షాద్‌నగర్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి నాయకులు, కార్యకర్తలు తరలిరావడంతో పరిసర ప్రాంతాలు కాంగ్రెస్ పార్టీ జెండాలు, నినాదాలతో సందడిగా మారాయి. కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**భారీగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు**

ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, వివిధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి కూడా పలువురు ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, మండల స్థాయి నాయకులు, గ్రామ నాయకులు, యువకులు, మహిళా నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీగా హాజరయ్యారు. పార్టీ పిలుపునకు స్పందించి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఇందిరా పార్క్‌కు తరలిరావడం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో కూడా పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి సమిష్టిగా కృషి చేస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జే సుదర్శన్ గౌడ్, నందిగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి గౌడ్, కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, షాద్నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్, షాద్నగర్ తాలూకా యువజన వర్కింగ్ ప్రెసిడెంట్ గుండాల అనిల్, చేగుర్ సింగిల్ విండో చైర్మన్ పసుల బుచ్చయ్య, కొత్తూరు నందిగామ మండలాల వివిధ సర్పంచులు కొమ్ము కృష్ణ, మంకాల శ్రీశైలం, బుగ్గ సాలయ్య, గొల్లపల్లి అశోక్, దయానంద్ గుప్తా, శ్రీరాముడు యాదవ్, మల్లేష్, చేగూర్ సింగిల్ విండో డైరెక్టర్ అన్నారం నరసింహ గౌడ్, నందిగామ మండల్ ఉపసర్పంచ్ల సంఘం అధ్యక్షుడు ఆవులమంద శివ శంకర్, మాజీ సర్పంచులు అంబటి ప్రభాకర్, కావలి కృష్ణ, చేగుర్ ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం భాస్కర్ గౌడ్, ఎం రాఘవేందర్ గౌడ్, రాజు గౌడ్, ఏం శివప్రసాద్ గౌడ్, ప్రదీప్ గౌడ్, మున్సిపల్ చైర్మన్లు కౌన్సిలర్లు మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు మాజీ ఉపసర్పంచ్ లో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు మండల కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# 75 వారానికి చేరిన మహనీయులకు పూలహారం.. ఘనంగా రజతోత్సవం హాజరైన జూబ్లీహిల్స్ ఎమ్మార్పీఎస్ కో-ఛార్జ్ దూరపల్లి సురేష్ మాదిగ





**మహనీయ చౌరస్తాలో 75వ వారం "వార వారం పూలహారం" కార్యక్రమం -- అన్నదానంతో సందడిగా వేడుకలు**

**తెలుగు జ్యోతి సెప్టెంబర్ 6 హైదరాబాద్ :**

హైదరాబాద్ మహనీయ చౌరస్తాలోని రోడ్ నంబర్ 3, రోడ్ నంబర్ 5 వద్ద నిర్వహిస్తున్న "వార వారం పూలహారం" కార్యక్రమం 75వ వారానికి చేరుకోవడంతో రజతోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. 75వ వారం ప్రత్యేకతను పురస్కరించుకుని అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, ప్రజలు, మహనీయుల అభిమానులు హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మార్పీఎస్ కో-ఛార్జ్ దూరపల్లి సురేష్ మాదిగ హాజరై మహనీయులకు నివాళులు అర్పించారు. 75వ వారం రజతోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా కొనసాగేందుకు విశేషంగా సహకరిస్తున్న ఖైరతాబాద్‌కు చెందిన వినయ్ భయ్యా, మాజీ కార్పొరేటర్ బాబా నాయక్, భారతి మేడం, ఎమ్మార్పీఎస్ నాయకులు రామకృష్ణ, ఇంద్రపల్లి రవి, బోడబండకు చెందిన పోస్ట్‌మెన్ రాములన్న తదితరులకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బాలాజీ గోస్వామి, ఉదయ్‌నగర్, జూబ్లీహిల్స్‌కు చెందిన గోవర్ధన్, ప్రవీణ్ కుమార్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని మహనీయులకు నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నాయకులు బళ్ళు నాయక్ కూడా కార్యక్రమానికి హాజరై తన సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మేధావులు వరప్రసాద్ రెడ్డి, హైకోర్టు అడ్వకేట్ సంపత్ అన్న తదితరులు పాల్గొని మహనీయుల సేవలను స్మరించుకున్నారు. మహనీయులు చూపిన సామాజిక న్యాయం, సమానత్వం, విద్య, హక్కుల సాధన మార్గంలో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. 75 వారాలుగా నిరంతరంగా కొనసాగుతున్న "వార వారం పూలహారం" కార్యక్రమం మహనీయుల ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, యువతలో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు దోహదపడుతోందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి వారం మహనీయులను స్మరించుకుంటూ నిర్వహి స్తున్న ఈ కార్యక్రమం భవిష్యత్తులో మరింత విస్తృతంగా కొనసాగుతుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మహనీయుల ఆశయాలే మనకు మార్గదర్శకం.. సామాజిక న్యాయమే మన లక్ష్యం అనే సందేశంతో కార్యక్రమాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు స్పష్టం చేశారు.

**జై భీమ్.. జై జీవన్!**

# పెద్దచేల్ మెడ గ్రామంలో తల్లితండ్రుల సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విద్యా పరిరక్షణ కమిటీ







మునిపల్లి మండలం పెద్దచేల్ మెడ గ్రామంలో నిన్న రాత్రి పెద్దచేల్ మెడ పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు శ్రీమతి సంతోషి కుమారి ఆధ్వర్యంలో తల్లితండ్రుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిధిగా విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు జేఏసీ కో కన్వీనర్ అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలను బాగుచేయాలంటే గ్రామ ప్రజలు సర్పంచ్, ఉప సర్పంచ్ వార్డు మెంబెర్స్ చొరవ చూపాలని అన్నారు. ప్రయివేట్ పెట్టుబడి దారులు ప్రజల కోసం కాక వారి లాభాలకొరకు పనిచేస్తానన్నారు. పాఠశాలలో మౌలిక సదుపాయలు పజల కోరిక మేరకే సాధించబడతాయి. విద్య కొరకు ప్రభుత్వం 20% నిధులను కేటాయిస్తే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు తీరుతాయన్నారు. అదే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోషి కుమారి మాట్లాడుతూ మా పాఠశాలలో అనుభవం ఉన్న ఉపాధ్యాయులు కష్ట పడి పనిచేస్తున్నారు. ప్రయివేట్ పాఠశాల్లో మీ పిల్లలను చేర్పించి ఆర్థికంగా నష్టపోవద్దు అని మా ప్రభుత్వ పాఠశాలలో కూడా ఆంగ్ల మధ్యమశీ తో పాటు ICT బోధించే ఉపాధ్యాయులు ఉన్నారని గుర్తు చేశారు. అదే విధంగా ఓజూస్ట్రం పాఠశాల నూతన భవనశీ కొరకు ఒక కోటి అరవై రెండు లక్షలు మంత్రి గారి చొరవతో మంజూరు చేయించిన స్థానిక సర్పంచ్ శ్రీమతి రాధాబాయ్ బాలకృష్ణ పంతులు గారికి ధన్యవాదములు అన్నారు. అదేవిదంగా ప్రధాన కార్యదర్శి అనుముల రాంచందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కలిపిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకొని మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. జిల్లా జిల్లా సహధ్యక్షులు మానస మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉండే గుణత్మాక విద్య ప్రయివేట్ పాఠశాల్లో ఉండదని గుర్తు చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ పంతులు మాట్లాడుతూ ప్రజపాలన ప్రభుత్వంలో మంత్రి వర్యులు దామోదర రాజానర్సింహా గారి సహకారంతో నూతన పాఠశాలను మంజూరి చేయడం సంతోషం అని అలాగే ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కొరకు నా వంతు కృషి చేస్తానని అన్నారు. అలాగే పదవ వార్డు మెంబెర్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచిత పథకాలకు డబ్బులు వృధా చేయకుండా పాఠశాలలకు అవసరం అయిన సదుపాయాలను కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమం కొరకు మొదటినుండి నాయకుల దృష్టికి తీసుకెళ్లి అందరిని అందరి సహకారంతో సమీకరణ చేసి వ్యాఖ్యతగా పనిచేసిన రాజ గా ఉపాధ్యాయ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పెద్దాపురం దుర్గయ్య మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యా చెప్పడానికి మేము ఎల్లపుడు సిద్దమని అలాగే మేము ప్రజలకు జవాబుదారిగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న వారు ఉపసర్పంచ్ బాబా, వార్డు మెంబెర్స్ శ్రీధర్, రవి, ౦ఎ ర్ ఉపాధ్యాయ సంఘం మునిపల్లి మండలం కార్యదర్శి రవీందర్, ఉపాధ్యాయులు సూరజ్,౦ఎం మాజీ చైర్మన్ శ్రీనివాస్ పూర్వ విద్యార్థులు నరేంద్ర, బాలరాజ్, ప్రశాంత్, అశోక్, దినకర్,వికాస్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తెలుగు జ్యోతి దినపత్రిక ప్రతినిధి

# నర్సప్పగూడ 12వ వర్ధంతి గోవింద ముసిలయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

**నర్సప్పగూడ 12వ వర్ధంతి గోవింద ముసిలయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, చేగురు మాజీ సింగిల్ విండో చైర్మన్ మామిళ్ల విఠల్,**

**షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 6 (తెలుగు జ్యోతి):**

నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామ అభివృద్ధిలో మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ కీర్తిశేషులు గోవిందు ముసిలయ్య చేసిన సేవలు మరువలేనివని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ముసిలయ్య 12వ వర్ధంతి సందర్భంగా ఆదివారం నర్సప్పగూడ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ముసిలయ్య సేవలను స్మరించుకున్నారు.

**గ్రామ సేవకే జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు**

గ్రామ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ముసిలయ్య తన జీవితాన్ని అంకితం చేశారని అంజయ్య యాదవ్ కొనియాడారు. పదవిని అధికారంగా కాకుండా ప్రజలకు సేవ చేసే అవకాశంగా భావించిన నాయకుడు ముసిలయ్య అని, ఆయన అంకితభావం, జవాబు దారీతనం నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. సర్పంచ్‌గా, ఎంపీటీసీగా పనిచేసిన సమయంలో నర్సప్పగూడ గ్రామ అభివృద్ధికి ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. గ్రామంలో రోడ్లు, విద్యుత్, మంచినీటి వసతులు, పాఠశాల అభివృద్ధి, రైతుల సమస్యల పరిష్కారం వంటి అనేక కార్యక్రమాల్లో ముందుండి పనిచేశారని గుర్తు చేశారు.

**ప్రజల గుండెల్లో చెరగని ముద్ర**

ముసిలయ్య చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజల పట్ల ఆయన చూపిన ఆప్యాయత, సేవా దృక్పథం నేటికీ గ్రామ ప్రజల గుండెల్లో చెరగని ముద్రగా నిలిచిపోయాయని అంజయ్య యాదవ్ అన్నారు. ముసిలయ్య వంటి ప్రజా సేవకుల ఆశయాలను కొనసాగిస్తూ గ్రామాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు**

వర్ధంతి సందర్భంగా నర్సప్పగూడ గ్రామంలోని ముసిలయ్య విగ్రహానికి ఆయన కుటుంబ సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముసిలయ్య కుటుంబ సభ్యులు ఆయన సేవలను స్మరించుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.



ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవిందు అశోక్, గోవిందు యాదయ్య, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ సర్పంచ్‌లు, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు జిల్లెల్ల వెంకటరెడ్డి, చేగూర్ మాజీ పీఏసీఎస్ చైర్మన్ మామిళ్ల విటల్, నర్సప్పగూడ సర్పంచ్ కొడిచర్ల రాజేశ్వరి శ్రీనివాస్, బండోనిగూడ సర్పంచ్ జెట్ట కుమార్, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు బంటారం సుదర్శన్ గౌడ్, నాయకులు కొమ్ము వెంకటయ్య, గడ్డల యాదగిరి, ఎర్ర శ్రీనివాస్ గౌడ్, కాట్నా శ్రీశైలం, దార సురేష్, ఎంకిర్యాల నర్సింహులు గౌడ్, జేకే నరసింహులు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఓబీసీ ఉద్యోగుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎస్. రవికుమార్ ముదిరాజ్ ఏకగ్రీవ ఎన్నిక



**కుల గణనలో ఓబీసీ కాలమ్ చేర్చాలి.. క్రీమీలేయర్ విధానాన్ని రద్దు చేయాలి: ఎస్. రవికుమార్ ముదిరాజ్**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 06 (తెలుగు జ్యోతి) :**

తెలంగాణ రాష్ట్ర ఓబీసీ ఉద్యోగుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా ఎస్. రవికుమార్ ముదిరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓబీసీ ఉద్యోగులు, ప్రజల సంక్షేమం, హక్కులు, సమస్యల పరిష్కారం కోసం ఫెడరేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. దేశవ్యాప్తంగా చేపట్టనున్న కుల గణనలో ఓబీసీల కోసం ప్రత్యేక కాలమ్‌ను తప్పనిసరిగా చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఓబీసీల జనాభాకు సంబంధించిన కచ్చితమైన గణాంకాలు అందుబాటులోకి వస్తే, వారి జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు, సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేసే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అలాగే ఓబీసీలకు అమలవుతున్న క్రీమీలేయర్ విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (ఎన్ సి బి సి) విషయంలోనూ కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని రవికుమార్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. గత కొంతకాలంగా కమిషన్‌లో పూర్తి స్థాయి సభ్యుల నియామకం జరగకపోవడం వల్ల ఓబీసీ ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయని తెలిపారు. వెంటనే ఎన్‌సీబీసీకి పూర్తి స్థాయి బాడీని నియమించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ రంగ సంస్థలు (గూఖం) మరియు ఇతర కేంద్ర సంస్థలను ఎన్‌సీబీసీ బృందం క్షేత్రస్థాయిలో సందర్శించాలని ఆయన కోరారు. ఆయా సంస్థల్లో ఓబీసీ ఉద్యోగులకు అందుతున్న అవకాశాలు, రిజర్వేషన్ల అమలు, ఎదురవుతున్న సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించాల్సిన అవసరం ఉందన్

# భక్తిశ్రద్ధల మధ్య శ్రీ ఓంకారేశ్వర శివాలయం--శ్రీ భక్త మార్కండేయ దేవాలయం నాల్గవ వార్షికోత్సవ వేడుకలు



**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి**

**కూకట్‌పల్లి, సెప్టెంబర్ 06 (తెలుగు జ్యోతి) :**

శేర్లింగంపల్లి నియోజకవర్గం, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డినగర్ పరిధిలోని రోడ్ నంబర్--4, సి బ్లాక్‌లోని శ్రీ ఓంకారేశ్వర శివాలయం--శ్రీ భక్త మార్కండేయ దేవాలయం నాల్గవ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించగా, పరిసర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరనగర్ (కూకట్‌పల్లి) డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పాపిరెడ్డినగర్ పోటీ చేసిన అధ్యక్ష అభ్యర్థి చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డిని ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి తమ ఆత్మీయ అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఈ సందర్భంగా పలువురు ఆకాంక్షించారు. భక్తులతో కళకళలాడిన ఆలయ ప్రాంగణం నాల్గవ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. భక్తులు కుటుంబ సమేతంగా ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశ

# దుర్గామాత ఆలయానికి సీసీ కెమెరాల భద్రత భక్తులు, స్థానికుల రక్షణకు ప్రత్యేక నిఘా

**తెలుగు జ్యోతి న్యూస్**

**సురారం :సెప్టెంబర్ 6**



శివాలయ నగర్‌లోని శ్రీ దుర్గామాత ఆలయంలో భక్తులు, స్థానికుల భద్రతకు సీసీ కెమెరాల నిఘా అందుబాటులోకి వచ్చింది. 293వ జీహెచ్ఎంసీ సురారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి. శ్రీశైలం యాదవ్ అందజేసిన సీసీ కెమెరాలను సీఐ బాలరాజు, ఎస్ఐ రాజు సమక్షంలో ప్రారంభించారు. ఆలయ పరిసరాల్లో నిరంతరం నిఘా ఉండటంతో అనుమానాస్పద కదలికలను గుర్తించేందుకు, అవాంఛనీయ ఘటనలను అరికట్టేందుకు కెమెరాలు దోహదపడతాయని పోలీసు అధికారులు తెలిపారు. ప్రజా భద్రత కోసం తన వంతు సహకారం కొనసాగిస్తానని శ్రీశైలం యాదవ్ పేర్కొన్నారు. కెమెరాలు ఏర్పాటు చేయడంపై ఆలయ కమిటీ సభ్యులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ శ్రీశైలం యాదవ్‌ను అభినందించారు. కార్యక్రమంలో కాలనీ నాయకులు వెంకటేష్ గౌడ్, మణి, నాగరాజు, శ్రీను, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన పెరిణి నాట్య గజ్జపూజ మహోత్సవం













**చేగూరు గ్రామానికి చెందిన 17 మంది బాలికలతో సహా 143 మంది విద్యార్థుల అద్భుత ప్రదర్శనలు**
**సాంప్రదాయ నృత్యంతో ఆకట్టుకున్న విద్యార్థులు.. కళాభిమానుల హర్షధ్వానాలు**

**షాద్‌నగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 6 (తెలుగు జ్యోతి):**

తెలంగాణ సాంప్రదాయ నృత్యకళకు ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చిన పెరిణి నాట్య గజ్జపూజ మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా జరిగింది. హైదరాబాద్ పరిధిలోని హైదర్‌షాకోట్‌లో ఉన్న రఘురామ్‌నగర్ కాలనీలోని కే.కే. గార్డెన్‌లో నిర్వహించిన ఈ నాట్యోత్సవం కళాభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. పెరిణి ప్రణవాలయ మరియు శ్రీ మణిదీప ఆర్ట్స్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గజ్జపూజ మహోత్సవం సాంప్రదాయబద్ధంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా కొనసాగింది. నాట్యకళలో శిక్షణ పొందుతున్న విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శిస్తూ అద్భుతమైన నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. డాన్స్ మాస్టర్స్ పెరిణి వినోద్, పెరిణి సందీప్ శిక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మొత్తం 143 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో చేగూరు గ్రామానికి చెందిన 17 మంది బాలికలు ప్రత్యేకంగా పాల్గొని తమ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. చిన్నారులు సాంప్రదాయ నృత్య వేషధారణలో, నాట్యానికి అనుగుణంగా గజ్జలు ధరించి ప్రదర్శనలు ఇవ్వడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. లయబద్ధమైన అడుగులు, హావభావాలు, నృత్య భంగిమలతో విద్యార్థులు తమ ప్రతిభను చాటుకున్నారు. విద్యార్థుల ప్రదర్శనలకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించగా, పలువురు కళాభిమానులు చప్పట్లతో వారిని అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరై తమ పిల్లల నాట్య ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. నాట్యరంగంలో విద్యార్థులు మరింతగా రాణించాలని ఆకాంక్షిస్తూ వారిని ఆశీర్వదించారు. నగరానికి చెందిన పలువురు ప్రముఖులు, కళాభిమానులు కూడా కార్యక్రమానికి హాజరై విద్యార్థుల ప్రతిభను అభినందించారు. పెరిణి నాట్యం తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని, చిన్నతనం నుంచే విద్యార్థుల్లో కళల పట్ల ఆసక్తిని పెంపొందించడం ద్వారా మన సంప్రదాయ కళలను భవిష్యత్ తరాలకు అందించవచ్చని నిర్వాహకులు తెలిపారు. విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన నాట్య శిక్షణ అందిస్తూ వారి ప్రతిభను వెలికితీయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. చేగూరు గ్రామానికి చెందిన 17 మంది బాలికలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. సాంప్రదాయ కళారూపమైన పెరిణి నాట్యంలో బాలికలు ఆసక్తిగా శిక్షణ పొందుతూ రాష్ట్రస్థాయి కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, గజ్జపూజ కార్యక్రమం, సాంప్రదాయ వాతావరణం, కళాభిమానుల సందడి మధ్య ఈ మహోత్సవం విజయవంతంగా ముగిసింది. పెరిణి నాట్య గజ్జపూజ మహోత్సవం విద్యార్థులకు, వారి కుటుంబ సభ్యులకు, కళాభిమానులకు తదితరులు పాల్గొన్నారు.

## తుక్కానాయక్ తండాలో అండర్ డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన గ్రామ సర్పంచ్ జెట్ట కుమార్ కుర్మా





**షాద్‌నగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 6 (తెలుగు జ్యోతి):**

బండోనిగూడ తుక్కానాయక్ తండాలో మౌలిక వసతుల అభివృద్ధిలో భాగంగా అండర్ డ్రైనేజ్ పనులకు గ్రామ సర్పంచ్ జెట్టా కుమార్ కుర్మా శంకుస్థాపన చేశారు. ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని చేపట్టిన ఈ పనులతో మురుగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు తండా పరిసరాలు పరిశుభ్రంగా మారనున్నాయని స్థానికులు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ జెట్టా కుమార్ మాట్లాడుతూ తండాలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అండర్ డ్రైనేజ్ వ్యవస్థ పూర్తయితే మురుగునీరు రోడ్లపై నిలిచిపోకుండా సక్రమంగా వెళ్లిపోయే అవకాశం ఉంటుందని, దోమలు, దుర్వాసన వంటి సమస్యలు తగ్గి ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.

**మురుగునీటి సమస్యకు పరిష్కారం**

వర్షాకాలంలో మురుగునీరు నిలిచిపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు అండర్ డ్రైనేజ్ పనులు పరిష్కారం చూపుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. పనులను నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేయాలని వారు కోరారు.

**పలువురి పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాము నాయక్, వార్డు సభ్యులు ఎత్తిన బల్‌రాజ్, జక్కని నవీన్, జాలగూడెం శ్రీశైలం, పట్నం రత్నం, బగోలా కుమార్, కూతురు బుచ్చయ్య, జాలగూడెం శ్రీను, తండా నాయకులు నర్స్యా నాయక్, అంగోతు లక్ష్మణ్, మేఘావత్ రవి, మేఘావత్ రమేష్, జక్కని శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో కబ్జా కలకలం!..
# కోట్ల విలువైన ప్రభుత్వ భూములపై అక్రమార్కుల కన్ను

**రాజీవ్ గృహకల్ప భూమికి ముప్పు?..**
**తక్షణ విచారణకు స్థానికుల డిమాండ్**

**తెలుగు జ్యోతి న్యూస్ పేట్ బషీరాబాద్ :సెప్టెంబర్ 6**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలో ప్రభుత్వ భూముల పరిరక్షణపై మరోసారి ఆందోళన వ్యక్తమవుతోంది. కుత్బుల్లాపూర్ మండలం, లిలిపేట్‌బషీరాబాద్ గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 25/1 రంగారెడ్డి బండ ప్రాంతంలో రాజీవ్ గృహకల్పకు కేటాయించిన ప్రభుత్వ భూమిలో ఆక్రమణలు జరుగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా వినిపిస్తున్నాయి. స్థానికుల ఆరోపణల ప్రకారం, సుమారు ఐదు ప్లాట్లకు సంబంధించిన దాదాపు 500 గజాల ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురవుతున్నట్లు సమాచారం. ఈ ప్రాంతంలో ప్రస్తుతం భూమి మార్కెట్ విలువ గజానికి రూ. లక్షకు పైగా ఉంటుందని స్థానికులు అంచనా వేస్తున్నారు. అదే ప్రాంతానికి సమీపంలో సుమారు 1,000 గజాల కమర్షియల్ స్థలంలో ఇటీవల చిన్నపాటి షెడ్‌ను నిర్మించి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతు న్నాయనే ఆరోపణలు కూడా వెలువడుతున్నాయి. ఈ వ్యవహారంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తూ, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని కోరుతున్నారు. ఈ భూ వ్యవహారాలకు కొంతమంది రాజకీయ నాయకులు లేదా వారి అనుచరుల అండదండలు ఉన్నాయనే ప్రచారం కూడా స్థానికంగా సాగుతోంది. అయితే, ఈ ఆరోపణల్లో నిజానిజాలు ఏమిటన్నది సంబంధిత అధికారులు స్వతంత్రంగా విచారించి నిర్ధారించాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.





**అధికారులు వెంటనే స్పందించాలి**

ఈ నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ, హౌసింగ్ శాఖలతో పాటు సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్థలాన్ని పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**అధికారులు ముఖ్యంగా**

ప్రభుత్వ భూమి హద్దులను నిర్ధారించాలి
రెవెన్యూ రికార్డులు, పహాణి మరియు సర్వే వివరాలను పరిశీలించాలిఅనుమతులు లేకుండా నిర్మించిన షెడ్లు లేదా ఇతర నిర్మాణాలు ఉన్నాయా అనే విషయాన్ని తనిఖీ చేయాలిప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందా లేదా అనే అంశంపై సమగ్ర విచారణ చేపట్టాలిఆక్రమణలు నిజమని తేలితే చట్టప్రకారం చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని పరిరక్షించాలిఅని కోరుతున్నారు. "ప్రభుత్వ భూమి ప్రజల ఆస్తి. దానిని ఎవరూ అక్రమంగా తమ ఆధీనంలోకి తీసుకోకుండా కాపాడటం అధికారుల బాధ్యత" అని స్థానికులు స్పష్టం చేస్తున్నారు. ఈ వ్యవహారాన్ని సంబంధిత అధికారులు సుమోటోగా తీసుకుని సమగ్ర విచారణ జరిపి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆరోపణల్లో నిజం ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ భూమిని పూర్తిస్థాయిలో పరిరక్షించాలని కోరుతున్నారు. ప్రభుత్వ భూమి ప్రజల ఆస్తి దాని పరిరక్షణలో నిర్లక్ష్యం ఉండకూడదు

## సరికొత్త రుచులతో ప్రజల ఆదరణ పొందాలి ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి





**షాద్‌నగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 6 (తెలుగు జ్యోతి):**

షాద్‌నగర్ పట్టణంలోని మహబూబ్‌నగర్ రోడ్డులో భార్గవ్ గౌడ్ ఏర్పాటు చేసిన దశ 10 ఫుడ్ పార్క్ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ రెడ్డి హాజరయ్యారు. హోటల్‌ను ప్రారంభించి యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నవీన్ రెడ్డి మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా నాణ్యమైన వంటకాలను అందిస్తూ హోటల్ మంచి ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని, యాజమాన్యానికి మంచి లాభాలు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వాణీ పాండురంగ రెడ్డి, గౌస్ జానీ, పోమాల్‌పల్లి సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు కానుగు అనంతయ్య, చింటూ ప్రతాప్ రెడ్డి, యుగేందర్, చెట్ల నరసింహ, శ్రీనివాస్ గౌడ్, చిన్న యాదగిరి, చెన్నయ్య, కంటెస్టెడ్ కౌన్సిలర్ నక్కల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలి: కూన శ్రీశైలం గౌడ్ గారు

**తెలుగు జ్యోతి న్యూస్ కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 6**

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ పీసీసీ ఆధ్వర్యంలో ఇందిరా పార్కు వద్ద నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులతో పాటు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ.. మాజీ సీఎం కేసీఆర్ ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నాయకుడిగా పూర్తిస్థాయిలో విఫలమయ్యారని ఆరోపించారు. ప్రజా సమస్యలను పట్టించుకోకుండా తన వ్యవసాయ క్షేత్రానికే పరిమితమయ్యారని విమర్శించారు. ఎమ్మెల్యే పదవిలో కొనసాగుతూ సుమారు రూ.కోటి రూపాయలకు పైగా జీతాలు తీసుకుంటున్న కేసీఆర్ ఆ పదవికి అనర్హుడని కూన శ్రీశైలం గౌడ్ గారు పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండకుండా, శాసనసభలో ప్రతిపక్ష నాయకుడిగా తన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించకుండా పదవిలో కొనసాగడం సమంజసం కాదన్నారు. ప్రజల పట్ల బాధ్యత, ప్రజాస్వామ్య విలువలను దృష్టిలో ఉంచుకుని కేసీఆర్ తక్షణమే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని కూన శ్రీశైలం గౌడ్ గారు డిమాండ్ చేశారు. ఈ మహా ధర్నా కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్‌బాబు గారు, పొన్నం ప్రభాకర్ గారు, వి. హనుమంతరావు గారు, రాజ్య సభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ గారు, అంజన్ కుమార్ యాదవ్, జగ్గారెడ్డి గారు, వజ్రేష్ యాదవ్ గారు తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రిని కలిసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్.

**తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 6 సంగారెడ్డి జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**



సంగారెడ్డి జిల్లా, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి బి ఆర్ ఎస్ పార్టీ అధినేత తెలంగాణ ,సాధకులు కల్వకుంట చంద్రశేఖర రావు అధ్యక్షతన జరిగిన బి ఆర్ ఎస్ ఎల్ పి, సంయుక్త సమావేశం అనంతరం, కె సి ఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన సంగారెడ్డి శాసనసభ్యులు సంగారెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్.

# అదుపుతప్పి బ్రిడ్జి గోడను ఢీకొట్టిన ద్విచక్రవాహనం.. ఒకరు మృతి, మరొకరు మరణమృత్యువుతో పోరాటం....





**చిరునోముల వద్ద కలకలం!....**

బోనకల్ ఖమ్మం జిల్లా సెప్టెంబర్ 06 తెలుగు జ్యోతి ప్రతినిధి మాగి ముఖేష్;

బోనకల్ – చొప్పకట్లపాలెం వెళ్లే ప్రధాన రహదారిపై ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ (ఎన్ఎస్పి) చిరునోముల పెద్ద కాలువ బ్రిడ్జి వద్ద ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి బైక్ బ్రిడ్జి రక్షణ గోడను ఢీకొట్టిన ఘటనలో ఒకరు ప్రాణాలు కోల్పోగా, మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో మరణమృత్యువుతో పోరాడుతున్నారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. చిరునోముల గ్రామానికి చెందిన పిల్లెం గోపయ్య (55), జక్కి బాబురావు (60) తమ వ్యక్తిగత పనిమీద ఉదయం ద్విచక్ర వాహనంపై బోనకల్లు వెళ్లారు. పని ముగించుకొని తిరిగి స్వగ్రామానికి బయలుదేరారు. ఈ క్రమంలో చిరునోముల ఎన్ఎస్పి పెద్ద కాలువ వంతెన దాటుతుండగా, ఎదురుగా వేగంగా వస్తున్న ఒక కారును తప్పించేందుకు ప్రయత్నించారు. దీంతో వాహనం అదుపుతప్పి తీవ్ర వేగంతో బ్రిడ్జి రక్షణ గోడను గట్టిగా ఢీకొట్టింది.ఢీకొట్టిన ధాటికి బైక్‌పై ఉన్న గోపయ్య, బాబురావు ఇద్దరూ ఎగిరి ఎన్ఎస్పి కాలువలో పడిపోయారు. ప్రమాదంలో ద్విచక్ర వాహనం పూర్తిగా నుజ్జునుజ్జయింది.గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, వారిని కాలువలో నుంచి బయటకు తీశారు.

**చికిత్స పొందుతూ ఒకరు మృతి....**

తీవ్రంగా గాయపడిన పిల్లెం గోపయ్యను వెంటనే ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో ఆయన తుదిశ్వాస విడిచారు.మృతునికి భార్య, ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన జక్కి బాబురావు పరిస్థితి కూడా విషమంగా ఉండటంతో, ఆయనకు ప్రథమ చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం పెద్ద ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.?సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు. ఈ ప్రమాదంతో చిరునోముల గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.

# కొండాపూర్ మండల పరిధి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేశారు.





తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 6 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

మల్లేపల్లి తోగార్పల్లి, గోపులారం, కొండాపూర్ మండలం పరిధి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గ్యారెంటీ ఇవ్వాల్సిన కాంగ్రెస్ బాకీ కార్డు గ్రామాల్లో పంపిణీ చేయడం జరిగింది. సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలంలోని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గ్యారెంటీ ఇవ్వాల్సిన కాంగ్రెస్ బాకీ కార్డులను గ్రామాల్లో పంపిణీ చేయడం జరిగింది. రైతు భరోసా ,రుణమాఫీ, నిరుద్యోగులు, వరి పంట బోనస్ 500 రూపాయలు, రైతు కూలీల ఉపాధిహామీ సంవత్సరమునకు 12 వేల రూపాయలు, విద్యా భరోసా కార్డు విద్యార్థులకు 5 లక్షల బాకీ, ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, మహిళలకు 2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, తులం బంగారం, వృద్ధులకు స్కూటీ బాకీ పిజు రియంబర్స్మెంట్ రైతు బీమా పథకం పారిశుధ్యం గ్రామాలలో, కెసిఆర్ కిట్టు ,ఎన్నికలకు ముందు ఇచ్చిన అనేక 420 హామీలు, 6,, గ్యారెంటీలు తుంగల తోక్కినారు. కాంగ్రెస్ గవర్నమెంట్ ఇచ్చిన హామీలు ఇవ్వకపోవడంపై కొండాపూర్ మండలంలోని అన్ని గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం తెలియజేస్తూ, ప్రతి కుటుంబానికి బాకీ కార్డులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఆయా గ్రామాల బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, సర్పంచులు, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు, గ్రామాల్లో నిరసన తెలియజేస్తూ ఇంటింటికి బాకీ కార్డులను పంపిణీ చేసి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఇంటింటికి తిరిగి తెలియజేశారు.

# జను కోనాపూర్ లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేసిన బి ఆర్ఎస్ కార్యదర్శి పి గోవర్ధన్ రెడ్డి.

తెలుగు జ్యోతి దినపత్రిక సెప్టెంబర్ 6 సంగారెడ్డి జిల్లా ప్రతినిధి.

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలంలోని సిహెచ్ కోనాపూర్ గ్రామంలో బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల గ్యారెంటీ బాకీ కార్డులను గ్రామంలో ఇంటింటికి తిరిగి పంపిణీ చేశారు. రైతు భరోసా, రైతు బీమా, రైతు రుణమాఫీ, వరి పంట బోనస్, ఆటో కార్మికులకు సంవత్సరానికి 12 వేల రూపాయలు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ మహిళలకు తులం బంగారం, వీటన్నింటినీ ఇస్తామని ఎన్నికలకు ముందు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం హామీలను తుంగల





తొక్కిందన్నారు. వాటికి నిరసన తెలియజేస్తూ ఈరోజు గ్రామాల్లో నిరసన తెలియజేశారు.

## నందిగామ మండలలతో పాటు వివిధ గ్రామాలలో గణేష్ మండపాల ఏర్పాటులో నిబంధనలు పాటించాలి

**నందిగామ సీఐ వీరబాబు**

షాద్ నగర్ ప్రతినిధి సెప్టెంబర్ 6 తెలుగు జ్యోతి



వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండపాల ఏర్పాటు, నిర్వహణలో నిర్వాహకులు పోలీసుల మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని నందిగామ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరబాబు సూచించారు. నందిగామ పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి నిబంధనలను వివరించారు.మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్ సింగిల్ విండో ద్వారా అనుమతులు తీసుకోవాలని, ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో అనుమతి తీసుకోవడం తప్పనిసరి అన్నారు.ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగేలా రోడ్లపై, ఇరుకైన వీధుల్లో మండపాలు ఏర్పాటు చేయకూడదని సూచించారు. రాత్రి వేళల్లో కనీసం ముగ్గురు లేదా నలుగురు నిర్వాహకులు మండపం వద్ద కాపలా ఉండాలని తెలిపారు. పెద్ద మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.అగ్నిప్రమాదాల నివారణకు నీరు, ఇసుక, అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. విద్యుత్ శాఖ అనుమతితో తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ తీసుకోవాలని, అక్రమంగా విద్యుత్ కనెక్షన్లు తీసుకోవద్దని హెచ్చరించారు. కోర్టు ఆదేశాల ప్రకారం డీజే సౌండ్ సిస్టమ్‌లను ఉపయోగించరాదని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు మైకులు, సౌండ్ బాక్సులు వినియోగించకూడదని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయాలని కోరారు.మండపాల వద్ద జూదం, మద్యం సేవించడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వీరబాబు హెచ్చరించారు.ఈ సమావేశంలో ఎస్సై దేవరాజ్, పోలీస్ సిబ్బంది, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ గిరీష న్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో గురుస్వామి ఆశీస్సులతో 'లక్ష్మీ గర్భాలయ తలాటం' సమర్పించిన కొత్తూరు మాజీ ఎంపీటీసీ ఎర్రవెల్లి నాగరాజు చారి

**ప్రతి సంవత్సరం కార్తీక మాసం నుంచి జనవరి 10 వరకు భక్తులకు ఉచితంగా మంచినీటి పంపిణీ**

షాద్‌నగర్, సెప్టెంబర్ 6 (తెలుగు జ్యోతి):





అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. అయ్యప్ప స్వామి దీక్షలు చేపట్టిన భక్తులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. శ్రీశ్రీశ్రీ గిరీష్ నాయర్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గురుస్వామి ఆదేశాల మేరకు గుర్భాలయ ద్వారానికి 'లక్ష్మీ గర్భాలయ తలాటం సమర్పించిన కొత్తూరు మాజీ ఎంపీటీసీ, మాజీ బీజేపీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజు చారి భక్తిశ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు.

**భక్తులకు సేవే లక్ష్యంగా ఉచిత మంచినీటి పంపిణీ**

ప్రతి సంవత్సరం కార్తీక మాసం ప్రారంభం నుంచి జనవరి 10వ తేదీ వరకు అయ్యప్ప స్వామి భక్తులు, ఆలయానికి వచ్చే భక్తుల కోసం ఉచితంగా మంచినీటిని పంపిణీ చేస్తున్నట్లు నాగరాజు చారి తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తన వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.సనాతన ధర్మాన్ని, ఆధ్యాత్మిక సంప్రదాయాలను గౌరవిస్తూ గురుస్వాముల సూచనలు, ఆశీస్సులతో ఆలయ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం తనకు ఎంతో సంతృప్తినిస్తుందని తెలిపారు. అయ్యప్ప స్వామి భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు భవిష్యత్తులోనూ తన వంతు సహకారం కొనసాగిస్తానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా గురుస్వాములు, అయ్యప్ప స్వామి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఎర్రవెల్లి నాగరాజు చారి చేస్తున్న సేవా కార్యక్రమాలను భక్తులు అభినందించారు.

# ప్రతి ఆటో కార్మికుడికి బాకీ పడ్డ రూ.36 వేలు ఎప్పుడు చెల్లిస్తారు రేవంత్ రెడ్డి

**సుచిత్ర నుంచి జీడిమెట్ల వరకు భారీ ఆటో ర్యాలీ -- కాంగ్రెస్ పాలనపై ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ విమర్శలు**

తెలుగు జ్యోతి న్యూస్ సుచిత్ర సెప్టెంబర్ 6 :

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఐదవ రోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు. మౌలిక వసతుల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, ఆటో కార్మికులకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని నిరసిస్తూ బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.సుచిత్ర చౌరస్తా నుంచి జీడిమెట్ల గ్రామంలోని గాంధీ విగ్రహం వరకు ఆటో కార్మికులతో కలిసి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ ఆటో ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ మాట్లాడుతూ, ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. ప్రతి ఆటో కార్మికుడికి సంవత్సరానికి రూ.12 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటివరకు ఆ హామీ అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. మూడు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ఒక్కో ఆటో కార్మికుడికి రూ.36 వేల చొప్పున ప్రభుత్వం బాకీ పడిందని పేర్కొన్నారు. "ఆటో కార్మికులకు ఇవ్వాల్సిన రూ.36 వేల బాకీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టం చేయాలి" అని డిమాండ్ చేశారు.

**హైదరాబాద్ మౌలిక వసతులపై విమర్శలు**

హైదరాబాద్ నగరంలో మౌలిక వసతుల కల్పనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కేపీ వివేకానంద్ ఆరోపించారు. రాత్రి వేళల్లో అనేక ప్రాంతాలు చీకట్లో మునిగిపోతున్నాయని, కొత్త వీధి దీపాల ఏర్పాటు సంగతి పక్కన పెడితే ఇప్పటికే ఉన్న వీధి దీపాల నిర్వహణ కూడా సక్రమంగా జరగడం లేదని విమర్శించారు. నగరంలోని అనేక ప్రాంతాల్లో డ్రైనేజీ మూతలు కుంగిపోవడం, వాటిని సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో వాహనదారులు, పాదాచారులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ప్రజలకు కనీస మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ఆరోపించారు.

**నార్త్ హైదరాబాద్‌కు మెట్రో అవసరం**

వేగంగా విస్తరిస్తున్న నార్త్ హైదరాబాద్ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేపీ వివేకానంద్ పేర్కొన్నారు. నార్త్ హైదరాబాద్‌కు మెట్రో రైలు మార్గం అత్యవసరమని, అయితే ప్రభుత్వం ఆ ప్రాంతాన్ని విస్మరించి ఫోర్త్ సిటీ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించారు.




నార్త్ హైదరాబాద్‌కు మెట్రో సాధించాలనే డిమాండ్‌తో ప్రజలు, మెట్రో సాధన సమితి సభ్యులు పలుమార్లు నిరసనలు చేపట్టినా ప్రభుత్వంలో స్పందన కనిపించడం లేదని ఆరోపించారు.

**స్థానిక కాంగ్రెస్ నాయకులపై విమర్శలు**

స్థానికంగా కొందరు కాంగ్రెస్ నాయకులు అభివృద్ధి కార్యక్రమాల కంటే ప్రచారానికే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని కేపీ వివేకానంద్ విమర్శించారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కేవలం ఫోటోలు, ప్రచారం కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఆరోపించారు.ఇకనైనా స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలు ప్రభుత్వ పనితీరును గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన సమాధానం చెబుతారని వ్యాఖ్యానించారు.

ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన వివిధ మున్సిపాలిటీల మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక సంక్షేమ సంఘాల సభ్యులు, ఆటో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223